భైంసాటౌన్ : మాంజ్రిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

తానూర్ : బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అందజేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ శ్యాంసుందర్

కుంటాల : మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ప్రతి కుటుంబానికి కేసీఆర్ ధీమా..

- బీఆర్ఎస్ హయాంలోనే ముథోల్ అభివృద్ధి
- మరోమారు ఆశీర్వదిస్తే రూపురేఖలు మారుస్తా
- ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

భైంసాటౌన్, నవంబర్, 26 : బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా బీఆర్ఎస్ మారోమారు అధికారం చేపట్టిన వెంటనే ప్రతీ కుటుంబానికి రూ. 5 లక్షల బీమా అందిస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మాంజ్రి, పాంగ్రి గ్రామాల్లో రోడ్ షో చేపట్టి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల ప్రజలు యువకులు, మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వైస్ ఎంపీపీ గంగాధర్, సర్పంచ్‌లు ప్రసాద్ పటేల్, దుప్పె గణేశ్, సతీశ్, ముత్యం, ఎంపీటీసీ మాణిక్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, నాయకులు రాందాస్, మహేశ్, తాళ్ల హన్మండ్లు, పోతన్న, అమేంధర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, భూమేశ్, రాంకుమార్, సంజీవ్ పాటిల్, కో ఆప్షన్ సభ్యుడు గజానంద్, సచిన్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

భైంసాటౌన్, నవంబర్ 26 : తానూర్ మండలం దౌలతాబాద్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు సంజయ్ వాగ్మారే, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావు, సీనియర్ నాయకులు రాజారెడ్డి, ఉప సర్పంచ్ షేక్ సలీం, షేక్ చాంద్ పాషా, షేక్ ఇంతియాజ్, కృష్ణ, మురారి, మోహన్ పటేల్, సంజీవ్ పటేల్, షేక్ ఇలియాస్, అబారావు పటేల్, నాగోరావు పటేల్, సూరజ్, సూర్యవంశీ గణపతి, మునీర్ బాబుమియ్య, గణేశ్ పాటిల్, సూర్యం రెడ్డి, రాంకుమార్ తదితరులు ఉన్నారు.

భైంసాలో..

భైంసా, నవంబర్, 26 : భైంసాలోని కిసాన్ గల్లీ నేతాజీ నగర్‌లో ఆదివారం బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణ మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్యన ఉండే ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డి మళ్లీ ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ప్రతి గడపకూ సంక్షేమం

పట్టణ ప్రాంతాల్లో ప్రతీ గడపకు సంక్షేమాన్ని అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని నాయకులు డా. కిరణ్ కొమ్రెవార్ పేర్కొన్నారు. పట్టణంలోని నేతాజీనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మురళీగౌడ్, విలాస్ గాదేవార్, కాండ్లి సాయినాథ్, తోట రాము, భోజారాం, గంగాధర్, ఊషనోల్ల రెడ్డి, పోశెట్టి, మహేశ్ తదితరులు ఉన్నారు. భైంసాలోని పలు దుకాణాలు, మార్కెట్ ఏరియాలో బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. వాసే, జావీద్, ఐకాన్ గ్రూప్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ముథోల్‌లో..

ముథోల్, నవంబర్ 26 : మండల కేంద్రమైన ముథోల్‌తో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. మళ్లీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, మాజీ సర్పంచ్ అనిల్, మగ్దుమ్, శ్రీనివాస్ గౌడ్, సమీ ఉన్నారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం, నవంబర్ 26 : మన్మద్ గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఎంపీపీ లలితా భోజన్న, స్థానిక సర్పంచ్ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భోజా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు భోజారెడ్డి, మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.

భైంసాటౌన్ : ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన దౌలతాబాద్ యువకులు

కుభీర్‌లో..

కుభీర్, నవంబర్ 26 : కుభీర్‌తో పాటు పార్డీ (బీ), పార్డీ (కే) తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ దొంతుల రాములు, దొంతుల సాయన్న, ఎస్ రవి , గంట గజ్జారాం, సాతం నాందేవ్, మాహుర్ దేవన్న, ఆకుల వెంకటి, మంగలి నాని, మెట్‌పల్లి రాజు, పార్టీ (బీ) లో మిలింద్, వడ్ల లక్ష్మణ్, కుభీర్‌లో సూది రాజన్న, ఉప సర్పంచ్ విక్రమ్, సంజయ్ చౌహన్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండే వ్యక్తి విఠల్ రెడ్డి

కుంటాల, నవంబర్ 26 : ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి విఠల్ రెడ్డి అని బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కుంటాల మండలంలోని దౌనెల్లి, దౌనెల్లి తండాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డికి మద్దతుగా ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామాలలో పలు వీధుల్లో రోడ్ షో నిర్వహించి మాట్లాడారు. బీజేపీ నాకు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, గ్రామ సర్పంచ్ అహ్మద్, ఆత్మ మాజీ చైర్మన అశోక్ రెడ్డి, నాయకులు సట్ల గజ్జారాం, డీ వెంకటేశ్, జుట్టు మహేందర్, ఒడ్నం అనిల్, భోగ లక్ష్మణ్, గజేందర్ రాకేశ్, సంతోష్, మహిపాల్, రమేశ్, గజ్జారాం, నాయకులు పాల్గొన్నారు.

ఆయా గ్రామాల్లో..

కుంటాల, నవంబర్ 26 : ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లకు నమునా ఈవీఎం చూపిస్తూ ఓటును అభ్యర్థించారు. పదేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి చూసి మరోసారి ఎమ్మెల్యేగా విఠల్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మండల కేంద్రంలో ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటా అభ్యర్థించారు.

భైంసా : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కుభీర్ : పార్డీ (కే)లో..

ముథోల్‌లో..

గోదావరి వద్ద మహాహారతి నిర్వహిస్తున్న అర్చకులు

గోదారమ్మకు కార్తీక మహాహారతి

బాసర, నవంబరు 26 : బాసర వద్ద గల గోదావరమ్మకు ఆదివారం ఆలయ అర్చకులు ప్రత్యేక మహాహారతిని నిర్వహించారు. కార్తీక మాసంలోని పౌర్ణమి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే గోదావరి మహాహారతి కార్యక్రమంలో భాగంగా ఆదివారం గోదావరి నిత్య హారతి ఘాట్ వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదారమ్మకు ప్రత్యేకంగా మహాహారతి నిర్వహించారు. ఆలయ ఈవో విజయరామరావు, అర్చకులున్నారు.

కాంగ్రెస్, బీజేపీల మాటలు నమ్మద్దు

తానూర్, నవంబర్ 26 : కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మవద్దని అన్నబావుసాటే మనుమడు సచిన్ బావుసాటే పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షే మాన్ని విస్మరించిన కాంగ్రెస్ పార్టీ అధికార దాహంతో మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ దేశంలోనే తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా నిలిపారని పేర్కొన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకురాలు పడకంటి రమాదేవి, హంగిర్గా సొసైటీ చైర్మన్ నారాయణ్ రావు పటేల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతారెడ్డి, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావు, కోఆప్షన్ సభ్యుడు గోవింద్‌పటేల్, చంద్రకాంత్‌యాదవ్, దార్మోడ్ రాములు, అఠల్ దేవీదాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సచిన్ బావుసాటే